# కాబోయే శిష్యులు

## లూకా 9 : 57-62;

## మత్తయి 8 : 19-22, పరిశీలన

"మనీ బాక్ గారంటీ" అని రాసిన చిన్న అక్షరాలను చూసి ఒక పెద్ద వస్తువును కొని మోసపోయిన అనుభవం నీకెప్పుడైన కలిగిందా? వాగ్దానం ప్రకారం ఆ వస్తువు పనిచేయనప్పుడు, డబ్బు తిరిగి వాపసు యివ్వమని నీవు అడిగావనుకో. వస్తువు పని చేయనందుకు మేము హామీ యివ్వలేదు, కావాలంటే ఈ చిన్న అక్షరాలలో ఉన్న దాన్ని చూడు అని అమ్మినవాడు అంటున్నాడు.[1] అలా చిన్న ప్రింటును మనుష్యులు ఉపయోగిస్తారు గాని, క్రీస్తు మాత్రం ఆ పని చేయరు. శిష్యులుగా ఉండుటకు ఆయన మనుష్యులను పిలిచినప్పుడు, ఖండితంగా ఏమి కావాలో చెప్పారు, ఏమి ఎదురుచూడాలో కూడ తెలిపారు.

మన ప్రస్తుత లేఖనాలకంటె ఈ విషయం అంత విదితంగా మరెక్కడాలేదు. యేసు యెరూషలేము మార్గంలో ఉన్నారు. హింస, శ్రమలు – కడకు మరణము ఆయన కొరకు అక్కడ వేచియున్నవి (లూకా 9:44). ఆయన మార్గమున వెళ్లుచుండగా (లూకా 9:57), కాబోయే ముగ్గురు శిష్యులను ఆయన కలిసికొన్నారు. ఆయన ఏలాటి సమర్పణను ఎదురుచూస్తున్నారో – వారి యెదుట ఆయన ఉంచిన సవాళ్లు ఏ సందేహాన్ని మిగల్చలేదు.

ఈ మనుష్యులతో క్రీస్తు చెప్పినదాన్ని నీవు చదివినప్పుడు, ఆయన మాటలు కఠినంగా కన్పించవచ్చు, పలు సంగతులు మనస్సులో ఉంచుకోవాలి. (1) ఆనాటి ఆచారాలతో మనలో ఎక్కువ మందికి పరిచయం లేదు. చేసిన విన్నపాలకు ప్రభువు ప్రత్యుత్తరానికి ఆనాటి ఆచారాల పద్ధతి భిన్నమైన కోణాలను చూపుతుంది. (2) ప్రభువు హృదయాలను మనస్సులను చదువగలరు (మత్తయి 9:4; 12:25; లూకా 5:20, 22; 6:8; యోహాను 1:47; 2:25; 21:17సి). ఒకని విన్నపం న్యాయసమ్మతంగా ఉన్నట్టు కన్పించినా, నిజంగా ఆ మనిషి మనస్సులో ఏముందో ఆయన ఎరుగును. (3) క్రీస్తు యుద్ధానికి వెళ్లుతున్నారు. బలహీన హృదయులను సైన్యంలో చేర్చుకునే సమయం ఆయనకు లేదు. (4) తాను మొదటిగా జరిగించినది ఏదియు ఆయన వారిని అడుగలేదు. కావలసిన అంశాలను సరళం చేయకుండా కఠినత్వంలోని పదునును తొలగించడమే నా పని. నాడును, నేడును క్రీస్తు సంపూర్ణ సమర్పణనే కోరుతున్నారు.

ప్రాథమికమైన మన పాఠ్యభాగము లూకా 9:57–62. మత్తయి 8:19–22లో యిలాటి సంఘటనయే దాఖలు చేయబడింది. సందర్భాలన్నీ ఒక్కటో కాదో తెలీదు.[2] కాని లేఖనభాగాలు చూపినంతవరకు ఒక్కటిగా కన్పిస్తాయి గనుక వాటిని కలిపి ప్రయోజనకరంగా చదువవచ్చు.

## అప్పుడు కాగోరినవారు శిష్యులు

**తొందరపాటుగల అభ్యర్థి (లూకా 9:57, 58; మత్తయి 8:19, 20 చూడు)**

శిష్యుడు కాగోరిన తొలి వ్యక్తి ప్రభువుతో – "నీవెక్కడికి వెళ్లినను నీవెంటవచ్చెదనని" చెప్పాడు (లూకా 9:57బి). శిష్యులను పిలవడంలో, మార్పులేకుండ, ప్రభువు "నన్ను వెంబడించు" అని అంటూ ఉండేవాడు (లూకా 9:59; మత్తయి 4:19; 9:9; 10:38; 16:24; 19:21). ఆలాటి సవాలుకు ఈ మనుష్యుడు – "నేను నిన్ను వెంబడింతును" అని ప్రత్యుత్తరమిచ్చాడు. పైగా, తాను ఎంతవరకు ఆయనను వెంబడిస్తాడో కూడా సూచించాడు: "నీ వెక్కడికి వెళ్లినను నీ వెంటవచ్చెదనని ఆయనతో చెప్పెను."[3] ఈలాటి సమర్పణను తప్పుపట్టడం కష్టం. మత్తయి 8 యిదే సంఘటనను చెప్పుతుంది, అతడు శాస్త్రులలో ఒకడు (9:19 వ.). శాస్త్రులలో ఎక్కువ మంది క్రీస్తుకు విరోధులుగా ఉంటారు (మత్తయి 9:3;12:38;15:1, 2;16:21). శత్రువుల పక్షంనుండి తనకు శిష్యుడు కాగోరిన వానిని చూచి మంచి ఉత్సాహము పొందియుండవచ్చు.

అయినా, ఆ మనుష్యుని హృదయంలోనికి క్రీస్తు చూచినప్పుడు, తాను మాటలాడిన మాటల్లోని సంపూర్ణ ప్రాముఖ్యత ఎట్టిదో అతడు గ్రహించినట్టు కన్పించలేదు. తన్ను తాను ఉపేక్షించుకొనడం, త్యాగం, శ్రమపడడం అనే వాటి స్థానంలో, అతడు జన సమూహాలు, అద్భుతాలు, ఉత్సాహము మాత్రమే అతడు చూచియుండవచ్చు. క్రమశిక్షణ, అపాయము లేక మరణమనే దానికి బదులు, సైన్యంలో చేరడానికి యూనిఫారమ్, మెడల్సు వగైరాలను చూచినవానివలె అతడున్నాడు.

అతని ఆలోచనను ప్రభువు అంగీకరించలేదు, నిరాకరించనూ లేదు, అతడు ఆయనను వెంబడింపగోరితే తానేమి కోరుకొనునో ప్రభువు తెలిపారు: "–నక్కలకు[4] బొరియలును ఆకాశపక్షులకు నివాసములును[5] కలవు గాని మనుష్యకుమారునికి[6] తలవాల్చుకొనుటకైనను స్థలములేదు"[7] (లూకా 9:58; మత్తయి 8:20 చూడు). దినాంతంలో, అడవి జంతువులు ఆకాశపక్షులు వాటివాటి నివాసాలకు వెళ్లుతాయి, అయితే క్రీస్తుకు స్థిరమైన నివాసము ఏదీ లేదు.[8] ఆయనకు సత్రములో స్థలములేదు (లూకా 2:7), గెరాసీనుల దేశములో ఆయనకు తావులేదు (మార్కు 5:1–17), నజరేతులోను ఆయనకు స్థలములేదు (లూకా 4:16–31). Alfred Plummer యిలా చెప్పాడు: "యేసు జీవితము అరువు తెచ్చుకున్న పశువుల పాకతో ఆరంభమై, ఆరువుతెచ్చుకున్న సమాధిలో అంతమయ్యింది."[9] అపొస్తలుడైన పౌలు యిలా రాశాడు: "మీరు మన ప్రభువైన యేసు క్రీస్తు కృపను ఎరుగుదురుగదా? ఆయన ధన వంతుడైయుండియు మీరు తన దారిద్ర్యమువలన ధనవంతులు కావలెనని, మీ నిమిత్తము దరిద్రుడాయెను" (2 కొరింథీ. 8:9).[10]

మనం దయచూపాలని ఆయన యిలా అనడమో, లేక ఫిర్యాదు చేయడమోలేదు; తన జీవిత విధానాన్ని ఆయన యిష్టపూర్వకంగా కోరుకున్నాడు.[11] కాగోరిన శిష్యులను నిరాశపరచడానికి కూడ వారు ప్రయత్నం చేయడం లేదు, కాని శిష్యుడు ఎట్లు సిద్ధమై ఉండాలో గ్రహించాలని ఆయన కోరారు. తొందరపాటుగల శిష్యునికి ప్రభువు సందేశం "మూల్యమును గ్రహించి చూడు" అనేదే.[12]

ఒక యువకుడు డాక్టరు కావాలని కోరుకున్నట్టయితే, "అది యోగ్యమైనకోర్కెయే, అయితే దాని మూల్యమును గ్రహించి చూడు" అని అంటాం. సంవత్సరాల తరబడి స్టడీకి అవసరమైన ప్రాక్టిసుకు కావలసిన సమర్పణ కలిగియుండునట్లు నిశ్చయము చేసికో. అది నీవు చేయడానికి "తీర్మానించుకొన్నట్టుయితే, సాగిపో" అని మనమంటాం. "తగులబడిని ఎంచి చూడు!" నీవు డిగ్రీని సంపాదించదలచుకొంటే, అది మంచి సలహాయే. నీవు ప్రపంచ స్థాయిలో ఆటగాడవు కాగోరినా, నీవు వివాహమాడగోరినా, నీవు నీ భార్య బిడ్డలు కావాలని కోరినా "తగులబడిని లెక్కించడం" అవసరమే. తగుల బడిని లెక్కించుమని మనం జనులకు చెప్పడం మానుకోమని చెప్పడానికి కాదు. కష్టాలు ఎన్ని ఎదురైనా వాటిగుండా నీ తీర్మానాలను కొనసాగించుకునే తీర్మానం తుదమట్టుకు స్థిరంగా ఉంచుకోవాలనే సదుద్దేశంతోనే ఎక్కువగా మనమీ సంగతులు అంటాం.

విత్తువాని ఉపమానంలో, (మత్తయి 13:18), ఒక రకపు నేల – లోతుగా మన్నులేని నేల. ఈ నేలలో మొక్క భూమిలోనుండి త్వరగానే వస్తుంది; సూర్యుడు ఆకాశంలో ప్రజ్వలిస్తున్నప్పుడు, అంత త్వరగానే అది ఎండిపోతుంది (మత్తయి 13:5, 6). ఈలాటి వ్యక్తి "వాక్యము విని వెంటనే సంతోషముతో దాని నంగీకరించువాడు. అయితే అతనిలో వేరు లేనందున అతడు కొంతకాలము నిలుచునుగాని, వాక్యము నిమిత్తము శ్రమయైనను హింసయైనను కలుగగానే అభ్యంతరపడును" అని ప్రభుపు తెలిపారు (మత్తయి 13:20, 21). తనకు కాబోయే శిష్యుడు అలాటి అంతం ఎదుర్కొనడం ప్రభువుకు యిష్టం లేదు.

### అనిర్ణీత అభ్యర్థి (లూకా 9:59, 60 ; మత్తయి 8:21, 22)

తొలి శిష్యుడు కాగోరినవాడు అప్పటికప్పుడే వెంటాడగోరినవాడు, రెండవ వానికైతే కొంత ప్రోత్సాహం అవసరమైనట్టు కన్పిస్తుంది[13] అనేక మంది యితరులతో ప్రభువు అన్నట్టు, "నన్ను వెంబడించుము" అని అన్నారు (లూకా 9:59ఎ; మత్తయి 8:22 చూడు).[14]

అందుకతడు, "నేను వెళ్లి మొదట నా తండ్రిని పాతిపెట్టి వచ్చుటకు సెలవిమ్మని మనవి చేసెను" (లూకా 9:59బి; మత్తయి 8:21 చూడు). ఈ విన్నపము న్యాయ సమ్మతంగానే కన్పిస్తుంది. తండ్రిని పాతిపెట్టే బాధ్యత ఎల్లప్పుడు కుమారునిదై యుంటుంది. ఆ దినాల్లో, అతి పవిత్రమైన బాధ్యతలతో పాటు, తండ్రిని పాతిపెట్టడం ఏ ఇతర కార్యకలాపాలన్నింటి కంటే ప్రాధాన్యం వహించేది.[15] మనుష్యులు తమ తండ్రులను ఘనపరచాలని ప్రభువే స్వయంగా బోధించారు (మత్తయి 15:4–6; నిర్గమ. 20:12; ఎఫెసీ. 6:1–3లను చూడు). అంత్యక్రియలను నిర్వహించడం తండ్రిని "ఘనపరచడం' ' అనే దానిలో చేర్చబడుతుంది.

క్రీస్తు ప్రత్యుత్తరము దిగ్భ్రమను కలిగించింది: "అందుకాయన – మృతులు తమ మృతులను పాతిపెట్టుకొననిమ్ము ; నీవు వెళ్లి దేవుని రాజ్యమును ప్రకటించుమని వానితో చెప్పెను" (లూకా 9:60; మత్తయి 8:22 చూడు). "మృతులు" అనే పదాన్ని ప్రభువు రెండు భావాలతో వినియోగించారు; "ఆత్మ సంబంధులైన మృతులు శరీర సంబంధమైన

మృతులను పాతిపెట్టనిమ్మని" ఆయన తెలిపారు. పైకి మాత్రం ప్రభువు మాటలు కఠినంగా ఉన్నట్టు కన్పిస్తాయి. దయలేనట్టుగా అనిపిస్తాయి. వాటి వెనుక ఏమి ఉండియుంటుంది? ఈ సంగతులను ఆలోచించుము:

(1) బైబిలు దేశాలలో దాదావు వెంటనే (సాధ్యమైతే, అదే రోజున) సమాధి జరిగినా[17] దానికి సంబంధించిన కార్యాలు ఒక వారం అంతకంటె ఎక్కు కాలం జరుగుతాయి. దాన్ని మనం ఎటు చూచినా, ప్రభువు పిలుపుకు జవాబును ఆ మనుష్యుడు ఆలస్యం చేస్తునట్టున్నాడు.

(2) యెరూషలేమునకు క్రీస్తు ఆ మార్గాన దాటిపోతున్నారు. ఆ మనుష్యుడు తన తీర్మానాన్ని అనిశ్చయంగా ముందుకు నెట్టుతున్నాడు.[18] నిజంగా అతడు ఆయనను వెంబడింపగోరితే, అతడు అప్పుడే వెళ్లాలిగాని, తరువాత కాదు.[19]

(3) ఆనాటి ఆచారాలను మనం ఆలోచించినప్పుడు, ఆ మనిషి తన తీర్మానాన్ని నిరవధికంగా వాయిదా వేస్తున్నాడు. అతని తండ్రి అప్పుడే చనిపోయినట్టును దానికి సంబంధించిన సమాధి కార్యాక్రమాలు అప్పుడే జరిగించవలసినట్టును అర్థం కానవసరం లేదు. "నాకిప్పుడు కొన్ని కుటుంబ బాధ్యతలున్నాయి. కొంతకాలం గడచిన పిమ్మట, నా తండ్రి మరణానంతరం, నా బాధ్యతలు ముగించిన తరువాత, అప్పుడు నేను నిన్ను వెంబడిస్తా"[20] ఆ సంస్కృతిలో జీవించినవారు "నా తండ్రిని మొదట భూస్థాపితం చేయనీయండి" అంటే యేసు ప్రతిపాదనను ఎప్పుడో భవిష్యత్తులో ఆలోచిస్తామని సమాధాన మిచ్చినట్టుంది. దీనికి వ్యాఖ్యాతలు[21] ఏం చెప్పారంటే, ఒకవేళ తండ్రి చనిపోయిన సందర్భంలో అతనికి అంత్యక్రియలు నిర్వహించకుండా రోడ్డు పక్కన నిల్చున్న వ్యక్తిని "నన్ను అనుసరించు" అని క్రీస్తు పిలిచి ఉండడు. అటువంటి సమయంలో ఆ తనయుడు తన విధులను నిర్వహించడంలో తల మునకలుగా ఉంటాడు.[22]

(4) ప్రభువైన యేసుకు మనుష్యుల హృదయాలు తెలుసు. మనుష్యుల మాటలు ఎంత న్యాయసమ్మతంగా ఉన్నా, తన్ను వెంబడించకుండుటకు అవి సమర్థనీయమైన కారణంకాదు, అది సాకు మాత్రమే అయ్యుంటుంది.

మనిషి చెప్పే కుంటి సాకులలో ముందుగా వచ్చేది "మొదట" అనేది: "నేను వెళ్లి మొదట నా తండ్రిని పాతిపెట్టి వచ్చుటకు సెలవిమ్మని మనవి చేసెను." "నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు" (నిర్గమ 20:3). "దేవుని రాజ్యమును ఆయన నీతిని మొదట వెదకుము" అని క్రీస్తు ప్రభువు అన్నాడు (మత్తయి 6:33ఎ) తన్ను వెంబడించడంకంటె ఏదియు ముఖ్యముగా ఎంచుకొనకూడదు – కుటుంబాన్ని కూడా నాకంటే ఎక్కువగా ప్రేమించకూడదు అనేది ఆయన సందేశం (లూకా 14:25–27). తీవ్రమైన నమ్మకత్వం ప్రత్యక్షంగా ఉండాలి!

"నేను వెళ్లి మొదట నా తండ్రిని పాతిపెట్టి వచ్చుటకు సెలవిమ్మ"ని అనడంలో ఆ మనిషి మనస్సులో ఏమి దాగియుందో నాకు తెలియదు. కాని అటువంటి మనస్తత్వాన్ని రానుద్దేశించిన అనేక శిష్యులలో నేను చూచాను. నేను మొదట వెళ్లి నా డిగ్రీలు పూర్తిచేసి, ఆ తరువాత క్రీస్తును వెంబడిస్తాను. లేక నేను మొదట వెళ్లి నా కుటుంబాన్ని కట్టుకొని ఆ తరువాత క్రీస్తును వెంబడిస్తాను అనేవారు ఉంటారు. కొన్ని సార్లు ప్రతిపాదించిన

గమ్యాలు యోగ్యమైనవే కావచ్చు; కొన్నిసార్లు అవి అయోగ్యమైనవే కావచ్చు, అయితే ప్రతిసందర్భంలోను, క్రీస్తుకు ముందు వారు తమ ప్రాధాన్యతలను చాటుతారు.[23]

నేను బోధించి, బాప్తిస్మమిచ్చిన ఒక వ్యక్తిని నేనెరుగుదును. అతడు తండ్రి హోదాలో ఉన్న ఉత్సాహవంతమైన యువకుడు. మొదటిలో, అతడు బహు ఉత్సాహంగా ప్రభువు పనిలో ఉన్నాడు. తరువాత అతడు తన సొంత వ్యాపారాన్ని ప్రారంభించాడు; అందులో రాత్రి పగలు పనిలో నిమగ్నమయ్యాడు. అతడు తన కుటుంబాన్ని అలక్ష్యం చేశాడు; ఆరాధనా స్థలంలో అరుదుగా కన్పించసాగాడు. "మొదట నేను నా వ్యాపారాన్ని నిలదొక్కుకొంటె, ఆ తరువాత దేవునికి సమర్పించుకొనడానికి నాకు సమయం, డబ్బు ఉంటుందని నాకు చెప్పనారంభించాడు. ప్రభువు మార్గంనుండి అతడు తొలిగిపోయి పడిపోయాడు. అతడు తిరిగి వచ్చినట్టు నాకు జ్ఞాపకంలేదు.

దృఢనిశ్చయంలేని అభ్యర్థికి ప్రభువు సందేశం "సంఘర్షణను ఆలోచించు" అనేది. సంఘర్షణతో కూడిన బాధ్యతల మధ్య ప్రధానమైన దాన్నికోరుకోవలసివచ్చినప్పుడు, నీవు నా శిష్యుడవై యుండగోరితే, నేను నీ కాజ్ఞాపించిన దానిని మొదట చేయుము – అనేది ప్రభువు సందేశమైయుంది.

యేసు అతనికి ఏమని ఆజ్ఞాపించారు? "–మృతులు తమ మృతులను పాతిపెట్టుకొననిమ్ము; నీవు వెళ్లి దేవుని రాజ్యమును ప్రకటించుమని వానితో చెప్పెను" (లూకా 9:60). మరోవిధంగా చెప్పాలంటే, "జీవితానికి సంబంధించి చేయవలసిన సాధారణమైన, అంత్యక్రియలవంటివి ఎల్లప్పుడు ఉంటాయి, అయితే నీకొరకు ఒక ప్రత్యేకమైన పని నాకుంది: స్థాపింపబడనైయున్న రాజ్యాన్ని గూర్చి ప్రకటించడానికి ప్రతిచోటికి పొమ్ము ఆ అవసరత సత్వరంగా కావలసియుంది, గనుక యిప్పుడు నన్ను వెంబడించు."

**అనిశ్చిత అభ్యర్థి (లూకా 9:61, 62)**

రెండవవానివలెనే, కాబోయే మూడవ అభ్యర్థి మొదటిగా యింకా ఏదో ఒకటి చేయాలని కోరాడు, "–ప్రభువా, నీ వెంట వచ్చెదను గాని నా యింటనున్న వారియొద్ద సెలవు తీసికొని వచ్చుటకు మొదట నాకు సెలవిమ్మని అడుగగా" (61 వ.). ముందటి విన్నపంవలెనే, ఈ విన్నపం కూడా న్యాయ సమ్మతం కానిదిగా లేదు.[25] తూర్పుదేశాల్లో, వీడ్కోలు ఉత్సవాలు, దినాలు, వారాలు, నెలలు కూడా పడతాయని మనస్సులో ఉంచుకోవాలి. ఒకడు యేసును వెంబడించగోరితే, అతడు అప్పుడే దానిని చేయాలి, మరు దినాన ప్రభువు అక్కడ ఉండరు; ఇక వారం, నెలల ముచ్చట ఎక్కడ?

ఒక మనుష్యుడు యింటికి వెళ్లి వీడ్కోలు చెప్పినట్టయితే, క్రీస్తును వెంబడించకుండేలా అతని ఒప్పించే అవకాశాన్ని గూర్చి ఆలోచించు.[26] కొందరు ఎంత బోధించినా, తమ గత మత సంబంధమైన బంధాలను వదలుకునే అవకాశముండదు. కుటుంబ బంధకాలను తెంచుకొనడం కష్టంగా ఉంటుంది. బహు తక్కువమంది మాత్రమే క్రీస్తు ప్రభువు అధికారాన్ని అంగీకరించి కుటుంబానికి సంబంధించినవారి పారంపరలను తెంచు

కోగలరు.[27] ప్రభువును వెంబడించడం త్యాగముతో కూడినదైయుంటుంది.

పొడిగించవద్దని ప్రభువు రెండవ వానికి చెప్పినట్టు యితనికి కూడ బదలిచ్చి యుండేవాడే ఆయన ఆ మనిషి హృదయంలోనికి చూచినప్పుడు, అతడు తన గత జీవితానికి ఎంతగా బంధింపబడియున్నాడంటే, తాను ఎప్పుడు దానినుండి స్వతంత్రుడైయుండని వాడుగా తేలిపోయినట్టున్నాడు. ఒక అనిశ్చితగల ఆ అభ్యర్థికి "పర్యవసానాన్ని ఆలోచించు" అనేది ప్రభువు సందేశమైయుంది. గనుక యేసు – "నాగటి మీద చెయ్యిపెట్టి వెనుక తట్టు చూచువాడెవడును దేవుని రాజ్యమునకు పాత్రుడు కాడని వానితో చెప్పెను" (62 వ.).

నాగలి సహజంగా ఎడమ చేతితో[28] పట్టు కొని కుడి చేతితో ఎద్దులను తోలుతూ ఉంటారు. నీవు ఎప్పుడైన అరక దున్నావో లేదో కాని, తన భుజాలకుపైన వెనుకకు చూస్తూ సాలు చక్కగా వేయగలవాడెవడును ఉండడు. చిన్ననాటి రోజొకటి జ్ఞాపకం వస్తుంది. నేనింకా బాలునిగా ఉన్నప్పుడు, నేను పొలం దున్నడానికి కూలికిపోయాను, నేను ఏమి చేస్తున్నానో నాకు ఏమీ తెలియదు. సాళ్లు ఎంత వంకరటింకరగా పోయాయంటే, ఆ భూమి యంతా తిరిగి దున్నవలసి వచ్చింది!

వెనుకకు తిరిగి చూడడమనేది దున్నేవానికి, నష్టం మాత్రమేగాక, ప్రభువును వెంబడించడంలో కూడ అది నష్టదాయకమై యుంటుంది.[29] కాబోయే శిష్యుడు కుటుంబము స్నేహితులవైపు చూస్తున్నట్టున్నాడు. క్రైస్తవ సూత్రాలను అలక్ష్యం చేసి సాధించిన విజయాలతో పాటు యింకా దేనిచేతనైనా అతడు ఆకర్షించబడే అవకాశముంది. క్రీస్తు ప్రభువు ప్రకారం, గతం జీవితాన్ని ఆశతో చూచేవాడెవడూ (పాత పాప జీవితాన్ని చూచేవాడెవడు) దేవుని రాజ్యమునకు పాత్రుడు కాడు.

## నేడు కాబోయే శిష్యులు

మన లేఖన భాగములనుండి ఏ తీర్మానాలకు మనం వచ్చిచేరుకోవాలి? లూకా 9:57–62లోని లేఖన భాగాన్ని కుటుంబంతో సంబంధాలు సంపూర్ణంగా తెంచుకోవాలని బోధించడానికి కొన్ని కొత్త విశ్వాసాలు తమ సభ్యులనుండి కోరుతాయి. స్నేహితులుండడం తప్పనిగాని, కుటుంబ బాధ్యతలను నెరవేర్చడం తప్పని గాని ప్రభువు ఎన్నడూ బోధించ లేదు. దానికి భిన్నంగా, తన తల్లిదండ్రులను లక్ష్యపెట్టాలని ఆయన బోధించారు (మత్తయి 15:4–6;19:19). ఆయనకు స్నేహితులున్నారు (లూకా12:4; యోహాను15:15). ఆయన ఒకటి రెండు సమాధి కార్యక్రమాలలో కూడ ఆయన కన్పించారు (మత్తయి 9:23–25; లూకా 7:12–15).

లూకా 9:57–62లోని సందేశం మనం పలుసార్లు ఈ పాఠంలో ఉపయోగించిన పదంతో సంక్షిప్తంగా వర్ణించవచ్చు: సమర్పణ. క్రీస్తు శిష్యులుగా ఉండగోరితే, మనం పరిపూర్ణంగాను, సంపూర్ణంగాను ఆయనకు ఆయన పనికి సమర్పణ చేసికొన్నవారమై యుండాలి.

**తొందరపాటుగల అభ్యర్థులు**

తొందరపాటుగల అభ్యర్థులకు ప్రభువు సెలవిచ్చేదేమంటే –[30] "ఆ సమర్పణ నీవు చేయకముందు దానికి కావలసినదేమో అర్థంచేసికో."

తొలుత ప్రభువు యిలా అన్నారు : "–ఎవడైనను నన్ను వెంబడింప గోరినయెడల తన్నుతాను ఉపేక్షించుకొని, ప్రతి దినము తన సిలువను ఎత్తుకొని నన్ను వెంబడింప వలెను" (లూకా 9:23). పాలస్తీనాలో నివసించే అనేకులు తన సిలువ ఎత్తుకొన్నవానిని చూచారు. నీవు సిలువను ఎత్తుకొన్నట్టయితే, నీవు చనిపోతావని ప్రతివానికి తెలుసు (యోహాను 19:17 చూడు); సిలువను మోయడమనేది ఒకవంక ప్రయాణం. "నన్ను వెంబడించుమని" ప్రభువు పిలిచినప్పుడు, ఆయన సంపూర్ణంగా తన్ను తాను ఉపేక్షించు కొనడాన్ని గూర్చి పిలుపునిచ్చారు.

ప్రభువును వెంబడించడం సులభమనే భావాన్ని మన శ్రోతలకు మనం కలిగించి నప్పుడు, అది వారికి మేలుచేసినట్టుకాదు. "లోకమందు మీకు శ్రమ కలుగును" అని క్రీస్తు తన శిష్యులకు తెలియజేశారు (యోహాను 16:33బి). "క్రీస్తు యేసునందు సద్భక్తితో బ్రదుక నుద్దేశించువారు హింస పొందుదురు" అని పౌలు వ్రాశాడు (2 తిమోతి 3:12). "నీవు సిలువను మోయకుంటే, కిరీటము ధరించుకొనలేవు" అని పాత పాట ఒకటుంది. క్రీస్తును సంపూర్ణంగా వెంబడించడం కొంత మూల్యం చెల్లించాలి!

క్రీస్తు నిన్ను తన శిష్యుడైయుండ గోరుతున్నారా? తప్పకుండా! అదే సమయంలో, నీవు అలా చేయక ముందు, అవసరమైన సమర్పణను గూర్చి నీకు సంపూర్ణ గ్రహింపు కావాలని ఆయన కోరుతున్నారు.

**అనిర్ణీత అభ్యర్థులు**

తీర్మానంలేని అభ్యర్థులకు క్రీస్తు చెప్పేదేమంటే – "నీవు ఆ సమర్పణ చేసినప్పుడు, దేనికంటెనైనను – కుటుంబంకంటె, స్నేహితులకంటె నేను మొదట రావలసి యుంటుంది." "తండ్రినైనను తల్లినైనను నాకంటె ఎక్కువగా ప్రేమించువాడు నాకు పాత్రుడు కాడు; కుమారునినైనను కుమార్తెనైనను నాకంటే ఎక్కువగా ప్రేమించువాడు నాకు పాత్రుడు కాడు" (మత్తయి 10:37).

ప్రాథమిక అవసరతలలో కుటుంబము, గృహము, స్నేహితులున్నారు. క్రీస్తుకు మన జీవితాలను సమర్పించక ముందు, మనలో ప్రతి ఒక్కరిని ఆయన యిలా అడుగుతాడు : "ప్రభువును వెంబడించడానికి వీరినందరిని విడిచి పెట్టవలసివస్తే ఏమి? అలా చేయడానికి నేను యిష్టపడతానా?" హృదయం పరిశీలించుకునే యింకా యిలాటి ప్రశ్నలను పెంచవచ్చు. క్రీస్తును అనుసరించుటకు నా ఆదాయం తగ్గిపోతేనేమి? ... నేను చేసికొన్న సమర్పణ జనులు గ్రహింపకుంటే నేమి? నాకు హింస కలిగిందే అనుకో, నేను యింకను ఆయనను వెంబడిస్తానా? Michael Wilcock యిలా వ్రాశాడు: "రెండు మార్గాల మధ్య కోరుకోవలసిన అవసరత ఏర్పడినప్పుడు, మనం దేన్ని వెంటాడుతాం? సుఖాన్నా లేక క్రమాన్నా లేదా ఆచారాన్నా లేక క్రీస్తునా?"[31]

"సంఘమను శరీరమునకు ఆయనే శిరస్సైయున్నాడు ... ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యత కలుగు నిమిత్తము ఆయన ఆదియైయుండి మృతులలో నుండి లేచుటలో ఆదిసంభూతుడాయెను" అని పౌలు వ్రాశాడు (కొలస్సీ. 1:18) ప్రభువు మొదటి స్థానంలో ఉండాలన్న సంగతి కొందరికి జ్ఞాపకం చేయడం, యితరులకు అది ప్రకటించడమై ఉంటుంది.

**అనిశ్చిత అభ్యర్థులు**

ఇంతవరకు యివ్వబడిన క్రీస్తు సందేశములు ముఖ్యమైనవి: "నన్ను వెంబడించడానికి ఏమి మూల్యం చెల్లించాలో ఆలోచించు, అది ఏమి కోరుతుందో గ్రహించు." ఏదియెలాగున్నా, ముందు రెండు హెచ్చరికలు విన్న తరువాత, కాబోయే శిష్యుడు ఏమంటాడో నేను ఊహించగలను. "క్రీస్తును వెంబడించడం అంత కష్టమై నట్టయితే, నేను నిజంగా దాన్ని కోరడం లేదు," అనిశ్చిత అభ్యర్థి సమంగా తూకం వేసుకోవలసి ఉంటుంది: "నన్ను వెంబడించుటనుండి వెనుకకు తిరిగితే అందలి ఫలితాన్ని గూర్చి యోచించు: నీవు దేవుని రాజ్యానికి పాత్రుడవు కావు!"

దీన్నిచదివే మీలో ఎక్కువమందికి, ఆయన కట్టే సంఘముతో మెస్సీయా రాజ్యము గుర్తించబడినట్టు గుర్తించి యుంటారు (మత్తయి 16:18,19; కొలస్సీ. 1:13). తరచుగా పరలోకము దేవుని రాజ్యముగా పలుకబడినట్టు కూడా నీవు ఎరిగియుండవచ్చు. (1 కొరింథీ. 15:50; 2 తిమోతి 4:18; 2 పేతురు 1:11). గనుక, "... దేవుని రాజ్యమునకు పాత్రులు కారు" అని మనం చదివినప్పుడు, "ఒకడు ప్రభువును వెంబడించడానికి యిష్టపడనప్పుడు, అతడు నమ్మకమైన సంఘ సభ్యుడైయుండే వీలులేదు; కడకు అతడు పరలోకం కూడా వెళ్ల లేడు." ఈ ప్రతిపాదనలో ప్రతి భాగము సత్యంగా ఉంటుంది.

యేసు శ్రోతలకు మెస్సీయ రాజ్యమంటే ఏ భావన కలిగేదో జ్ఞాపకం చేసికో. శతాబ్దాలు తరబడి వారు ఆ రాజ్యముకొరకు ఎదురు చూస్తున్నారు, ప్రార్థిస్తున్నారు, ఆశపడుతున్నారు (మార్కు 11:10; 15:43). "పరలోక రాజ్యము సమీపమైయున్నది" అంటూ ప్రభువు ప్రకటించుతూ వచ్చారు (మత్తయి 3:2; 4:17). అక్కడ "నిలిచియున్న వారిలో కొందరు దేవుని రాజ్యము బలముతో వచ్చుట చూచువరకు మరణము రుచి చూడరని నిశ్చయముగా" ఆయన వారితో చెప్పారు (మార్కు 9:1). ఆ రాజ్యం స్థాపింపబడేకాలం ఆసన్నం అవుతున్నకొలది ఉత్సాహం పెరుగుతూ వచ్చింది.[32] దేవుని రాజ్యమునకు పాత్రులు కారనే మాట గొప్ప నిరాశకు దొహదమౌతుంది! నాగటి మీద చెయ్యిపెట్టి వెనుకకు చూచువాని గతి అలాటిదై యుంటుందని క్రీస్తు ప్రకటించారు.

కొత్తనిబంధన సంఘమును/రాజ్యమును ఎటువంటి త్యాగమునకైన అర్హమైన అమూల్యమైన సంపదతో పోల్చారు (మత్తయి 13:44–46). రాజ్యము/సంఘమునకు సంబంధించిన సందేశము "సువార్త" (మత్తయి 24:12; అపొ. 8:12). సంఘ/రాజ్యమునందు మనకు క్రీస్తుతో సహవాసం లభిస్తుంది (మత్తయి 26:29). ఈ రాజ్యము/సంఘములో మనకు హక్కు, సంతోషం లభిస్తాయి (రోమా14:17) అందు కనే క్రీస్తు రాజ్యానికి అర్హులం కాకపోవడం విపత్తులలోకెల్లా ఘోరమైన విపత్తు

అని నేననుకుంటాను.

ప్రభువును వెంబడించడానికి, మన హృదయాలు ఆయన యందు నమ్మికయుంచ వలసియుంటాయి, "విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించు వాడైన యేసు వైపు చూచుచు మన ఎదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదుము" (హెబ్రీ.12:1సి, 2ఎ). పౌలు యిలా అంటున్నాడు, "అయితే ఒకటి చేయుచున్నాను; వెనుక ఉన్నవి మరచి ముందున్నవాటికొరకై వేగిర పడుచు క్రీస్తు యేసునందు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానము పొందవలెనని, గురి యొద్దకే పరుగెత్తుచున్నాను." (ఫిలిప్పీ. 3:13బి, 14)[33] విభాగింపబడిన హృదయాన్ని ప్రభువు అంగీకరించరు (హోషేయ10:2; ప్రకటన 3:16).

## ముగింపు

శిష్యులుగా కాగోరిన ఆ ముగ్గురు ప్రభువు సవాలులకు ప్రత్యుత్తరమెలా ఇచ్చారు? వారన్నింటిని వదలి ఆయనను అనుసరించారా? లేక యువకుడైన ధనవంతునిలా విచారిస్తూ వెళ్లి పోయారా (మత్తయి 19:22)? మనకు తెలియదు ... క్రీస్తును అనుసరించడంలో కేవలం కష్టాలే ఉన్నాయో? ... మీరు కాక మరెవ్వరో కన్న తండ్రికి అంత్య సంస్కారం కావించాలా ... మీరు మీ కుటుంబానికి కడసారి వీడ్కోలును కూడా చెప్పలేరా ... మీరు మరలి వెళ్లాలంటే ప్రభువు రాజ్యానికి అర్హులు కారా.

అతి ముఖ్యమైనదేమంటే–నేడు ఆయన ఆహ్వానానికి నీ వెట్టి ప్రత్యుత్తర మిస్తావు? "నన్ను వెంబడించు"మని ఆయన యింకను అంటునే ఉన్నారు. అయితే కోరుతున్న వాటిని తగ్గించలేదు."–ఎవడైనను నన్ను వెంబడింప గోరినయెడల తన్నుతాను ఉపేక్షించుకొని, ప్రతి దినము తన సిలువను ఎత్తికొని, నన్ను వెంబడింపవలెను" (లూకా 9:23), నీ జీవితాన్ని, నీ సమస్తాన్ని ప్రభువునకు సమర్పించ నిష్టపడితే, నేడే ఆ పని జరిగించుము.[34]

## నోట్సు

ఈ ప్రసంగానికి మరో పేరు "చిన్న అక్షరాల ముద్రణ లేదు" "శిష్యత్వపు వెల" మరియు "శిష్యత్వపు డిమాండ్స్" అనేవి దీనికి యితర పేర్లు.

"ప్రభువును వెంబడించడం శిష్యత్వపు హృదయమైయుంది"

---

సూచనలు

[1]నీకు ఆలాటి అనుభవముంటే, అది వ్యక్తిగతమైనదని నీవు చెప్పవచ్చు. ప్రారంభ ఉదాహరణకు తగినట్టుగా ఉండజూడు. [2]కాల క్రమము సువార్త రచనలకు ప్రాముఖ్యమైనది కానందున, ఇవి రెండు సంభవాలు అయ్యుండవచ్చు అయితే ఆ రెండింటికి సెట్టింగ్ ఒక్కటే కాదు. [3]యోహాను13:37; లూకా 22:33లోని పేతురు యొక్క తొందరపాటుతో కూడిన ప్రతిపాదనలతో దీనిని పోల్చి చూడు. [4]ప్రభువు సంచరించి బోధించిన ప్రాంతాలలో పక్షులెంతో నక్కలు కూడ అంత

ఎక్కువగానే ఉండేయి (న్యాయా. 15:4; నెహెమ్యా 4:3; కీర్తన. 63:10; పరమగీతం 2:15; విలాప. 5:18; యెహెజ్కేలు 13:4; మత్తయి 6:26; 13:4, 32; లూకా 13:32). [5]"గూళ్లు" అనే పదం తెలుగులో ఉపయోగించబడలేదు. [6]మనుష్యకుమారుడు – యేసు. [7]"తలవాల్చుటకు స్థలంలేదు" అంటే, "యిల్లులేదని" అర్థం. "తన టోపీ తగిలించుకొనడానికి చోటు లేదు" "THE COTTON PATCH VERSION" అంటుంది. [8]కపెర్నహూములో పేతురు యింట, బేతనియాలో మరియ మార్తల యింట ప్రభువు తలదాచుకునేవారు కాని ఆయనకు అంటూ నివాసం సొంతంగా లేకపోయింది. ఎక్కువ సార్లు ఆయనయు, ఆయన శిష్యులును పయనిస్తూ ఉండేవారు. [9]Quoted in William Barclay, *The Gospel of Matthew*, (Philadelphia: Westminister Press, 1975), 311. [10]డబ్బు, సొత్తును సంపాదించుకునే ఉద్యోగంగా దీన్ని చూడవద్దు. పరిచర్యకొరకు నిన్ను నీవు అప్పగించుకో – అప్పుడు ఆయన జీవిత అవసరాలను – (విలాసాలకు కాదు సుమీ) తీర్చడానికి కృప ప్రసాదిస్తారు (మత్తయి 6:33).

[11]పరలోకపు గృహాన్ని ఆయన వదులు కొన్నారు, నజరేతులోని ఆయన భౌతిక నివాసాన్ని కూడా వదులుకొన్నారు. [12]మరొక సందర్భానికి "తగులబడిని లెక్కించండి" అని కాబోయే శిష్యులకు ప్రభువు తెలిపారు (లూకా 14:27–30) [13]మొదటివాడు అత్యాసక్తిని కనుపరచాడు, రెండవ వాడు తక్కువ ఆసక్తిని కనుపరచాడు. [14]ఇది జరిగిన కొంత సేపటికే యేసు తన 70 మంది శిష్యులను యూదయలో పయనించనంపారు (లూకా 10:1). ఈ పనికి ఒకవేళ సమకూర్చుకొంటున్నారేమో (లూకా 10:2 చూడు; లూకా 9:60బి తో పోల్చు; లూకా 10:11బి). నన్ను వెంబడించు మని ప్రభువు పిలిచినప్పుడు ఆయన జనులను ఫుల్–టైమ్ సేవకు పిలిచినట్టున్నారు. [15]తండ్రిని పాతి పెట్టడం ధర్మశాస్త్రాన్ని పఠించడం కంటెను, మతసంబంధమైన సేవచేయడంకంటెను రబ్బీలు ప్రధానంగా ఎంచేవారు, సాంఘీక, మత, కుటుంబపరమైన బాధ్యత తన తండ్రిని పాతిపెట్టుటగా కలిగియున్నట్లు కుమారుడు భావింపబడేవాడు. ప్రేమించేవారిని పాతిపెట్టడం పాతనిబంధన సాంప్రదాయమైయుంది. (ఆది. 23:9; 25:9; 35:29; 49:28–50:3; 50:5, 13, 14, 26; యెహోషువ 24:29, 30) [16]ఎఫెసీ. 2:1; 1 తిమోతి 5:6; 1 యోహాను 3:14. [17]మత్తయి 9:18, 23, 28; యోహాను 11:1, 14, 17; అపొ. 5:5, 6, 10 [18]గలిలయ సముద్రానికి తూర్పు తీరానికి కదులుతున్నాడని మత్తయి రికార్డు సూచిస్తుంది [19]"నేరైన అవకాశద్వారం ఆ మనిషికుండేది" అనే ప్రయోగం నేను నివసిస్తున్న ప్రాంతంలో ప్రసిద్ధిగాంచింది. [20]ఆస్తి పంపీణీలు జరిగి, నా స్వాస్థ్య వీలు నేను పొందిన మీదట నేను నిన్ను వెంబడిస్తాను. శిష్యుడుగా ఉండడం ఒక వేళ పని చేయకపొయినట్టయితే, నాకు ఆర్థిక భద్రత కావాలి కదా? అని అతని పలుకులు గుప్తం చేయబడ్డాయని కొందరు తలంచుతారు.

[21]నేను మొదట నా తండ్రిని పాతిపెట్టాలని ఒక యువకుడు బదులిచ్చాడట. దానికి ఆ మిషినెరీ దయచూపినప్పుడు– "మా తండ్రి ఇంకా చనిపోలేదు." అయితే మిషినెరీ చెప్పినట్టు చేయకముందు అతడు తన కుటుంబ బాధ్యతలన్నీ నెరవేర్చాలని ఆ యువకుడు అన్నాడట. [22]మరణించిన దినాన్నే సమాధి చేయబడినది అనే అవకాశాన్ని మనస్సులో ఉంచుకో. [23]ఈ భాగాన్ని అధికంగా వివరించవచ్చు. [24]పదనాల్గవ ఫుట్ నోట్స్‌ను చూడు. [25]ఏలీయా అతని పిలిచినప్పుడు ఎలీషా అలాటి విన్నపాన్నే చేశాడు, మరియు ప్రవక్త ఆ విన్నపాన్ని గ్రాంట్ చేశాడు (1 రాజులు 19:19–21). [26]శిష్యులైన వారిని మరల చూచే అవకాశం అనే సాధారణమైన నెపాన్ని తెలిపేవారు. [27]Stephen F. Olford, *Committed to Christ and His Church* (Grand Rapids, Mich.: Baker Book House, 1991), 37-38. [28]"చెయ్యి" అనే ఏక వచనం ఉపయోగించబడింది (లూకా 9:62). [29]వెనుకకు తిరిగిన లోతు భార్య నశించిపోయింది (ఆది. 19:26). [30]ఈ భాగంలో నానా అభ్యర్థులకు యేసు వర్తమానాన్ని సంక్షిప్తం చేస్తున్నాం. అవి యథావిధిగా ఉల్లేఖించినవి కావు. నీకిష్టమైన పదాన్ని ఈ వర్గాలకు ఉపయోగించవచ్చు.

[31]Michael Wilcock, *The Message of Luke: The Saviour of the World*, The Bible Speaks Today Series (Downers Grove, III.: Inter-Varsity Press, 1979), 119. [32]క్రీస్తు మరణము, సమాధి, పునరుత్థానాల తరువాత వచ్చిన తొలి పెంతెకొస్తు దినాన సంఘ/రాజ్యము స్థాపింపబడింది (అపొ. 2). [33]"వెనుకకు చూచుట" అనేది నిషేధము కాదు, పౌలు గతాన్ని జ్ఞాపకం చేసికొన్నాడు (ఫిలిప్పీ. 3:5, 6). అయితే అతడు దానిలో జీవించలేదు. [34]క్రీస్తు శిష్యులుగా ఎలా కావాలో నీవు చెప్పగోరవచ్చు (యోహాను 3:16; లూకా 13:3; మత్తయి10:32, 33; మార్కు 16:15, 16; నీవు నమ్మకస్థుడవైయుండకుంటే పునరుద్ధరింపబడవచ్చు (అపొ. 8:22; 1 యోహాను 1:9).